VICTORY

విక్టరీ

# దేవీ భాగవతము కథలు




నాగినేని లీలాప్రసాద్

బొమ్మల

# దేవీ భాగవత కథలు

✍

నాగినేని లీలా ప్రసాద్


## విక్టరీ పబ్లిషర్స్

డోర్. నెం. 30-17-3ఎ, వారణాశివారి వీధి, సీతారాంపురం,
విజయవాడ- 520 002. ఫోన్ : 0866 - 2444156.

# దేవీ భాగవత కథలు

*నాగినేని లీలాప్రసాద్*
*జె.బి. నగర్, # 4-120/6*
*ఎ.సి.సి. (పోస్ట్), మంచిర్యాల*
*ఆదిలాబాద్ జిల్లా - 504209.*
*సెల్ : 9247335387*

© Ln. **I. Ramakumar,** PMJF
Immadisetty Akkeswara Rao
Charitable Trust, Vijayawada.

ప్రథమ ముద్రణ :2014

**వెల. రూ. 60/-**

**సోల్ డిస్ట్రిబ్యూటర్స్**

**శ్రీ వెంకటేశ్వర బుక్ డిపో**
30-17-3A, వారణాశివారి వీధి,
సీతారాంపురం, విజయవాడ - 2.
**ఫోన్ : 0866 - 2444156**

**సాయి వెంకటేశ్వర బుక్ డిపో**
26-27-77, బాటా షోరూమ్ ఎదురు,
గాంధీనగర్, విజయవాడ - 520 003.
**ఫోన్ : (0866) 2570192, 2570309**

**సాయి వెంకటేశ్వర బుక్ డిపో**
ప్లాట్ నెం. 3, 103, 2-4-1085,
సాయిలక్ష్మి నికేతన్,
రామకృష్ణా హాస్పటల్ ఎదురువీధి,
కాచిగూడ కుమార్ థియేటర్ దగ్గర,
నింబోలి అడ్డ, హైదరాబాదు - 500027.
**ఫోన్ : (040) 65528228, 24653879**
**(ఫాక్స్) 24745257, సెల్ : 9346771314**

**మనవి :** మాచే ప్రచురించబడిన అన్ని రకముల పుస్తకములు అన్ని ప్రముఖ బుక్ షాపు లలోను, విశాలాంధ్ర మరియు ప్రజాశక్తి బుక్ హౌస్ అన్ని బ్రాంచి లలోను లభించును. లభించని యెడల మమ్ములను నేరుగా సంప్రదించగలరు. పుస్తకాలలో ఏవైనా లోపాలు, తప్పులు ఉన్నా తెలియచేసిన తదుపరిముద్రణలో సరిచేయగలం. ఏవిషయమైన **ramakumarimmadisetty@yahoo.com** మెయిల్‌కు తెలియ జేయవచ్చును. మీకు కావలసిన పుస్తకాలకు : **SBI online A/c. No. 32987503888 విక్టరీ పబ్లిషర్స్, విజయవాడ** పేరున జమచేసి, మీకు దగ్గర గల ట్రాన్స్‌పోర్టు వివరాలు తెలుపవలెను.

***Published by :* విక్టరీ పబ్లిషర్స్, విజయవాడ**

**We have made many efforts to present this book without errors. But some errors might have crept in. We do not take any legal responsibility for such errors and omissions. If you bring them to our notice we shall correct them in our next edition. All disputes are subject to Vijayawada Jurisdiction only.**

# విఘ్నేశ్వర ప్రార్థన

విఘ్నేశ్వరం శివ మనోల్లసితార విందం
దేవర్షివందిత వినాయక దేవదేవం ।
గౌరీసుతం సకల విఘ్ననివారణార్థం
కామప్రదం శుభకరంచ నమామి దేవం ॥



వాగ్దేవ తేతిచతురానన సుందరీతి
వాణీతిభక్తసు జనావళికీర్తితాచ ।
శ్వేతాంబరావృత సుబుద్ధి ప్రదాయినీంచ
జ్ఞానంచ దాస్యతు సరస్వతినౌమి నిత్యమ్ ॥



భక్త్యా జనానిత వభక్తి యుతంచ గీతైః
ఆలాపతే భజతిరాగ యుతంచ దేవ ।
రక్షస్వతానేసుమ నసామహనీయ దేవ
శ్రీ సాయి నాథమ మదేహి కరావలంబమ్ ॥



భక్తార్తి భంజన దదాతు సుమోక్ష మార్గం
లంకాపురీ దహన దుష్టవిదూర ధీర ।
రోగాన్ సమస్త మపినాశయ పుణ్యమూర్తే
శ్రీ ఆంజనేయ మమదేహి కరావలంబమ్ ॥



బాధలలో ఉన్న భక్తులను రక్షించువాడా! మోక్షమునకు మంచి మార్గమును ప్రసాదించువాడా! ధైర్యవంతుడా! దుష్టసంహారము చేయువాడా! లంకా నగరమును కాల్చివేసినవాడా!రోగములను అన్నింటిని నాశనము చేయుము –ఓ పుణ్యమూర్తీ ఆంజనేయా! (నీ ఆపన్న) హస్తమును నాకు ఆధారముగా నిచ్చి కాపాడుమయ్యా!

– రచయిత

# ఇందులో....


| | | | |
|---|---|---|---|
| 1. | హయగ్రీవ అవతార కథ | ...... | 7 |
| 2. | లక్ష్మీదేవి తొందరపాటు | ...... | 14 |
| 3. | మధుకైటుభుల వృత్తాంతము | ...... | 18 |
| 4. | బుధుని కథ (తారాశశాంకము) | ...... | 24 |
| 5. | పురూరవుని కథ | ...... | 31 |
| 6. | ప్రమద్వర కథ | ...... | 36 |
| 7. | సత్యవ్రతుని కథ | ...... | 40 |
| 8. | ధ్రువసింధు కథ | ...... | 45 |
| 9. | ఊర్వశి జననం | ...... | 49 |
| 10. | చ్యవనుని కథ | ...... | 56 |
| 11. | మండోదరీ వృత్తాంతము | ...... | 61 |
| 12. | సురధుని కథ | ...... | 65 |
| 13. | త్రిశిరుని వృత్తాంతము | ...... | 72 |
| 14. | వృత్రాసుర సంహారము | ...... | 77 |
| 15. | నహుషుని వృత్తాంతము | ...... | 85 |
| 16. | హరిశ్చంద్రుడు విశ్వామిత్రునకు తన సర్వస్వమును ధారబోయుట | ...... | 90 |
| 17. | వశిష్ఠ విశ్వామిత్రుల పోరాటం | ...... | 98 |
| 18. | నిమివృత్తాంతము | ...... | 100 |
| 19. | పూజార్హతను కోల్పోయిన మొగలి పువ్వు | ...... | 104 |
| 20. | శాకంబరీ – శతలోచనీ (దుర్గ – శతాక్షి) | ...... | 110 |
| 21. | భ్రమరాంబిక | ...... | 117 |

## మొదటి స్కంధము

# 1. హయగ్రీవ అవతార కథ

ఒకానొకప్పుడు దేవతలను రక్షించడానికై విష్ణుమూర్తి రాక్షసులతో యుద్ధానికి తలపడవలసి వచ్చింది. ఆ యుద్ధం కొన్ని వేల సంవత్సరాల పాటు జరిగింది. ఆ భయంకరమైన యుద్ధంలో ఎంతో మంది రాక్షసులు చంపబడ్డారు. రాక్షసకులమే నాశనమైందా – అన్నట్లుగా చాలమంది రాక్షసులు ప్రాణాలు విడిచారు. యుద్ధం ముగిసిన సమయంలో విష్ణుమూర్తి విశ్రాంతి తీసుకోవాలనుకున్నాడు. అలసట తీర్చుకోవాలనుకున్నాడు. నిద్రపోవాలనుకున్నాడు. తగిన ప్రదేశం కోసం వెదికితే దొరకవచ్చు. కాని అక్కడకు వెళ్ళే ఓపిక, సమయం కూడ లేకుండగనే నిద్ర ముంచుకు వచ్చేస్తుంది. కూర్చున్నవాడు కూర్చున్నట్లే నిద్రపోసాగాడు. ఎక్కు పెట్టబడి ఉన్న ధనుస్సునే గడ్డం కింద ఆసరాగా తీసుకొని నిద్రపోసాగాడు.

అదే సమయంలో సకల దేవతలు బ్రహ్మదేవునితో కూడి యజ్ఞం చేయాలనుకున్నారు. యాగం ప్రారంభమయ్యింది. కాని యాగం చేసే సమయాన బ్రహ్మాసనంపై కూర్చునే అధికారం గల విష్ణువు మాత్రం అక్కడ లేదు. ఎక్కడున్నాడో తెలియదు. సరే – ఎప్పటికైనా వైకుంఠంలోనే గదా ఉండేది అనుకొని అక్కడున్నాడే మోనని అందరూ వెళ్ళారు. అక్కడా లేడు మరెక్కడున్నాడా అనే సంశయం కలిగి యోగదృష్టితో తెలుసుకొన్నారు.

విష్ణువు ఉన్న చోటుకు వెళ్ళారు. ఆయన యోగనిద్రలో ఉన్నాడు. ఆయనను మేల్కొల్పటం ఎలాగా అని ఆలోచించారు. నిద్రాభంగం చేయరాదు. చేయకున్న లోకహితం కొఱకు చేయతలపెట్టిన యజ్ఞాన్ని నడిపించే వారెవరు? ధర్మసందేహంలో పడ్డారు. ఈశ్వరుడు ఒక ఉపాయం బ్రహ్మతో చెప్పాడు.

"బ్రహ్మదేవా! విష్ణువు గడ్డం కింద ఎక్కుపెట్టబడిన ధనుస్సు ఉంది. ఆ ధనువు యొక్క నారిని గాని తెంపినచో, తన గడ్డం కింద ఆధారం తొలగి పోవుట చేతనో లేక ఆ ధనువు యొక్క ఝుంకార శబ్దానికో ఆయనకు తప్పక మెలుకువ వస్తుంది. మేమెవ్వరం ఆనారిని తెంప సమర్థులం కాము. కనుక బ్రహ్మగారైన మీరే ఆ నారిని తెంపగలిగిన ఏదేని ఒక పురుగును సృష్టి చేయండి. మన కార్యం తప్పక నెరవేరుతుంద"ని సలహా ఇచ్చాడు.

దాంతో సృష్టికర్త వింటినారిని తెంపుటకు శక్తి కలిగిన ఒక పురుగును సృష్టించాడు ఆ పురుగుతో ఇలా అన్నాడు బ్రహ్మ "ఓ కీటకమా! నీ విప్పుడు విష్ణుమూర్తిని యోగనిద్ర నుండి లేపవలసి ఉంది. ఆయన గడ్డం కింద మోపెట్టబడిన ధనువు యొక్క తాడును కొరికి వేయుము. ఆయన వెంటనే నిద్ర నుండి మేల్కొనటానికి వీలుంటుంది" అని చెప్పాడు.

వెంటనే ఆ పురుగు బ్రహ్మతో ఇలా అంది. "ఓ సృష్టికర్తా! దంపతులను, తల్లీబిడ్డలను విడదీయటం, సజ్జనులను బాధపెట్టడం, నిద్రపోవు వారిని మధ్యలోనే మేల్కొల్పటం – ఇటువంటి పనులన్నీ బ్రహ్మాహత్యా పాతకంతో సమానమంటారు. అటువంటప్పుడు నేను విష్ణుమూర్తిని మధ్యలోనే నిద్రలేపటమంటే బ్రహ్మహత్యా పాతకంతో సమానమేగదా! ఇది లోక హితార్థమే అయినా నాకు మహానరకం కలుగుతుంది గదా! మీకింతటి ఉపకారం చేస్తే నాకు ప్రత్యుపకారం ఏం లభిస్తుంది? ఏ ఫలంను నాకు

ప్రసాదించగలరు? ఉపకారం చేసిన వారికి ఏదో ఒక ప్రతిఫలం ఇవ్వటం లోకంలో సహజం గదా! కనుక ఏదేని ప్రతిఫలమిస్తే నేను నరకాన్ని పొందినా లోకోపకారం కోసమే అనుకుంటా – మీ పనినీ తప్పక నెరవేరుస్తాను” అన్నది కీటకం.

ఆ మాటను విన్నాడు బ్రహ్మ – “ఓ కీటకమా! అట్లే ఇహనుండి యాగం చేసే సమయాన హోమగుండం పక్కన పడిన హవిస్సును కాని – మరే ఇతర పదార్థాన్ని కాని నీకే చెందునట్లు వరమిస్తున్నాను. ఒక చెక్క ముక్కనైనా వదలక స్వీకరించుము. ఇప్పటి నుండి నీవు “చెదపురుగు” పేరుతో ప్రసిద్ధి చెందుతావు. కాబట్టి వెనువెంటనే నే చెప్పిన పనిని నెరవేర్చు” అన్నాడు బ్రహ్మ.

వెంటనే ఆ చెదపురుగు విష్ణుమూర్తి గడ్డం క్రింద ఉన్న వింటి నారిని తెగకొరికింది. వెనువెంటనే పెద్ద ఉరుము ఉరిమినట్లు పెద్ద ధ్వనితో ఆ ధనస్సు విడవడింది. దశదిశలు ఒక్కసారిగా పిక్కటి ల్లేటట్లు ప్రతి ధ్వనించాయి. సముద్రపు నీరు అల్లకల్లోలమైంది. భూమి బ్రద్ధలై పోయిందా అనిపించింది. పెద్ద ప్రళయమే వచ్చినట్లైంది. అందరూ దిగ్భ్రమ చెందారు. ఆశ్చర్యపోయారు. తల్లడిల్లి పోయారు. ప్రాణం పోయినట్లు భీతి చెందారు. దానికి కారణం... తెప్పరిల్లిన వారందరూ విష్ణుమూర్తి ఉన్న దిక్కు చూశారు. వట్టి మొండెము మాత్రమే కన్పించింది. తల లేదు. తల ఏమయ్యిందో తెలియ రాలేదు. అందరూ దుఃఖిస్తూ “ఓ నారాయణా! అందరికీ వరాలిచ్చే దేవుడవు నీవు. సర్వరక్షకుడవు నీవే – నీకిట్టి స్థితి ఎలా వచ్చింది? ఎందుకు వచ్చింది తండ్రీ” అని బాధపడసాగారు.

బృహస్పతి దేవతలను చూశాడు. “ఓ దేవతలారా! మీ దుఃఖం వల్ల ప్రయోజనం ఏమీ లేదు. ఈ కష్టం నుండి బయట పడే మార్గం ఆలోచించండి” అన్నాడు.



ఈ మాటను విన్నాడు దేవేంద్రుడు – ఇలా అన్నాడు. “ఓ గురూత్తమా అన్నింటికి మూలము దైవబలమే పురుషబలము ఎంత గొప్పదైన దైవబలము ముందు తలొగ్గక తప్పదు” అన్నాడు ఇంద్రుడు.

వెంటనే మధ్యలోనే బ్రహ్మ కల్పించుకొని, “ఓ సురలారా! ప్రతిజీవి కాలానుగుణంగా వచ్చే కష్టనష్టాలను, సుఖదుఃఖాలను అనుభవింపక తప్పదు. వాటి నుండి ఎవ్వరును తప్పించుకోలేరు. శుభాశుభాలను అనుభవించి తీరవలసిందే - పూర్వము నా శిరస్సు రాలిపోవుట గాని, దేవేంద్రునకు శరీరమంతా యోనులే ఉండునట్లగుట కాని, ఈశ్వరుడు లింగముగానే పూజింప బడుటగాని అంతా “కాలవశం” చేతనే సంభవించింది. వచ్చిన కష్టానికి దుఃఖిస్తూ కూర్చుంటే ఏం లాభం లేదు. దీనికంతటికీ మూలకారణం ఆ మహామాయమే - సర్వవ్యాపి అయిన ఆమెను మనం మనసార స్తోత్రం చేయటమే కర్తవ్యం - ఆ స్తోత్రం చేయటానికి మనశక్తి సరిపోదు”. అని పలికి వేదాలను పిలిచాడు. జగన్మాత స్తోత్రం చేయమన్నాడు. వేదాలన్నీ మానవాకారాలుగా రూపం దాల్చాయి. మనస్ఫూర్తిగ ఇలా స్తోత్రం చేశాయి.

‘ఓ మాత! మహామాయీ! కరుణించుమమ్మా! సర్వలోకాలకూ సర్వజనుల జన్మలకు నీవే కారకురాలవు తల్లీ! నీ నుండే త్రిమూర్తులు జన్మించారు. వారిని సృష్టించిన దానవు నీవే. మరల వారిచేతనే సృష్టి స్థితిలయలను చేయిస్తున్నావుగదా తల్లీ.

నీకున్న నామాలు అనంతమైనట్టివి. తల్లీ నీ ప్రభావమహిమ ఎవ్వరికీ తెలియదు. అంతుపట్టదు. అమ్మా! ఈ విష్ణుమూర్తి మరణం నీకు తెలియదా మాతా! ఈయనను పరీక్షిస్తున్నావా తల్లీ! లేకపోతే ఆయన పూర్వపాప ఫలితమా ఇది. నీచే సృష్టింపబడిన ఈ మహామహునకు పాపమేమిటమ్మా! ఇతనిని ఇట్లే వదలిపెట్టిన దేవతలు తల్లడిల్లిపోతారమ్మా! శ్రీహరి తప్ప వీరికి వేరెవ్వరును దిక్కులేరమ్మా! ఈ దేవతలు ఏవైన పాపాలు చేస్తే వాటి ఫలితంగా వారికి ఈ విధమైన శిక్షను కల్గించావా? వీరిని అనాధలనుగా చేయాలని వీరి మీద కోపాన్ని ఇలా చూపించావా? మేము నీ భక్తులమే.

కాబట్టి మాకైనా వివరించు తల్లీ! ఇదే కారణం కాకపోతే విష్ణువుని తల ఏ విధంగా పోతుంది? లేనిచో శ్రీహరి చేతిలో మరణించిన రాక్షసుల సంతానం తపస్సు చేసి నారాయణుని నాశనం కోరుకొన్నారా! దాని ఫలితమేనా ఇది. మహాఅందగాడైన విష్ణుమూర్తిని తలలేని మొండెముగా చూడలేక పోతున్నామమ్మా! తల్లీ ఈ పని చేయాలంటే నీకూ కష్టంగానే ఉంటుంది కదమ్మా! తన భర్త పరమ పదించటానికి ఆ లక్ష్మీదేవి ఎలా గగ్గోలు పెడుతోందో చూడమ్మా! రెక్కలూడిన పక్షిలా అయిపోయిందమ్మా! ఆమెను చూచి నీకు జాలి కలగటం లేదా తల్లీ! ఆమె కూడ నీ అంశమే గదమ్మా! మరి కోపమెందుకమ్మా! లక్ష్మి వల్ల, దేవతల వల్ల తప్పిదాలు ఏమన్నా జరిగితే క్షమించుమమ్మా! అమ్మా నీవు అమృతము వంటి దానవు. ఓ జగన్మాతా విష్ణుమూర్తి మహానుభావునకు మళ్ళీ జీవితాన్ని ప్రసాదించు మమ్మా! వెనువెంటనే బ్రతికించుమమ్మా!" అంటూ స్తోత్రం చేయటం జరిగింది.

ఆ స్తోత్రానికి జగన్మాత మిక్కిలి సంతోషించి, "ఓ దేవతలారా! పశ్చాత్తాపంతో మనస్ఫూర్తిగా నన్నెవరు ఇలాగే స్తోత్రం చేస్తారో వారి కోరికలూ తీరుతాయి – భోగభాగ్యాలనూ అనుభవిస్తారు.

ప్రస్తుతం విష్ణుమూర్తి ఇలా కావటానికి కారణం లక్ష్మీదేవియే – ఒకానొక సమయాన అనాలోచితంగా అమితమైనకోపాన "నీతల రాలిపోనూ..." అని కర్కశంగా అంది. దాని ఫలితమే ఇది. అయినా ఇది లోకహితార్థమే అవుతుంది. కారణమేమంటే

పూర్వము హయగ్రీవుడనే రాక్షసుడు తనకు మరో హయగ్రీవుని చేతిలోనే మరణం సంభవించేటట్లు నా వద్ద వరం పొందాడు. విఱ్ఱవీగుతున్నాడు. అతనిని శిక్షించటం కోసమే ఇదంతా జరిగింది. ఇలా

విగత శిరస్కుడైన విష్ణుమూర్తికి విశ్వకర్మచే హయగ్రీవం చేయించి ఈ మొండానికి తగిలించండి. వెంటనే జీవిస్తాడు. లక్ష్మీదేవి కూడ ఆయనతో సకల భోగాలూ అనుభవిస్తుంది" అని పలికి శక్తి స్వరూపిణి మాయమై పోయింది.

వెంటనే విశ్వకర్మను పిలిపించారు దేవతలు. హయగ్రీవం తయారుచేసి తీసుకు రమ్మన్నారు. తెచ్చిన దానిని విష్ణువు మొండాని కతికించారు. నిద్రలోంచి లేచినట్లు లేచాడు విష్ణుమూర్తి. దేవతలు జయజయ ధ్వానాలు చేశారు. లక్ష్మీదేవి ఆనందానికి అంతులేదు ఎంతో సంబరపడి పోయింది. తనకు జరిగిన దానినంతటినీ తెలుసుకొని కర్తవ్యం ఆచరించాడు విష్ణుమూర్తి. దైవకార్యం నిర్వర్తించాడు. హయగ్రీవుని సంహరించాడు.

దేవతలు ఎంతో సంతోషించారు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Devi+Bhagavatamu+Kathalu**

* * *